




ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి -పొదలకూరు :మండలం సూరాయపాలెం గ్రామంలో గురువారం మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి గురువారం లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూరాయపాలెం గ్రామంలో 212 ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామన్నారు. గతంలో పట్టాలు పంపిణీ చేస్తే, చేతుల్లో పట్టా మాత్రమే ఉండేదని, కేటాయించిన స్థలంలోకి వెళ్లలేని పరిస్థితి ఉండేదన్నారు. పట్టా ఇచ్చిన రోజే కేటాయించిన స్థలాన్ని చూసుకొనే అవకాశాన్ని కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో తహశీల్దార్ వీర వసంతరావు, ఎంపిడిఒ నగేష్ కుమారి, పొదలకూరు జడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ, వైసిపి నాయకులు గజ్జల మల్లారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు.



ఇళ్ల పట్టాలు అందజేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

తుపాన్‌తో నష్టపోయాం.. ఆదుకోండయ్యా..!

కేంద్ర బృందం ఎదుట బాధితుల ఆవేదన - నష్టాలను పరిశీలించిన కేంద్ర బృందం



కలెక్టరేట్‌లో ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న బృందం సభ్యులు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :మిచౌంగ్ తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో గురువారం కేంద్ర బృందం పర్యటించింది. బృందంలో సభ్యులైన కేంద్ర ప్రకృతి విపత్తుల సంస్థ డైరెక్టర్ రాజేంద్ర రత్నూ, విక్రంసింగ్ కోవూరు, సర్వేపల్లి, నెల్లూరు నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాలను పరిశీలించారు. రైతులు,ప్రజలతో మాట్లాడారు. తుపాన్ వల్ల జరిగిన నష్టాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తొలుత ఇనమడుగు, లేగుంటపాడు, చెర్లోపాలెం, పల్లిపాడు, జగదేవి పేట, కొత్తూరు ప్రాంతాల్లో పర్యటించారు. వర్షాలకు దెబ్బతిన్న తమలపాకు, అరటి తోటలను పరిశీలించారు. రైతులు సురేంద్ర రెడ్డి, ఆసిం, శ్రీనివాసులు రెడ్డితో మాట్లాడి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంట ఏ దశలో నష్టం జరిగింది, ఎంత విస్తీర్ణం దెబ్బతినింది.. ఎరువులు, పురుగు మందుల ఖర్చు, దుక్కి దున్నినప్పటి నుంచి ఇప్పటివరకు అయిన ఖర్చు వివరాలను రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఎకరా అరటి తోటకు రూ. 70వేలు ఖర్చు వుతుందని రైతు తెలుపగా, నమోదు చేసుకున్నారు. రైతులు తెలిపిన వివరాలను ఆసక్తిగా ఆలకించారు. జగదేవిపేటలో విద్యుత్ సబ్ స్టేషన్‌ను పరిశీలించి జరిగిన నష్టాన్ని, తీసుకున్న చర్యలను విద్యుత్ శాఖాధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఫొటోలతో కేంద్ర బందానికి వివరించారు. కొత్తూరులో వర్షానికి కూలిన ఇంటిని పరిశీలించారు. ఇంటి యజమాని రమణమ్మతో మాట్లాడారు. అనంతరం వెంకటాచలం మండలం పూలతీగల పాడు వద్ద కనుపూరు కాలువకు పడిన గండిని కేంద్ర బందసభ్యులు పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి సత్యవేణి, ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, ఏపీ ఎంఐపి పీడీ శ్రీనివాసులు, విద్యుత్ శాఖ ఎస్ ఈ విజయన్, ఆర్ అండ్ బి ఎస్ ఈ గంగాధర్, పలువురు జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. అనంతరం నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్ ను కేంద్ర బంద సభ్యులు పరిశీలించారు. ఆయా శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించి జరిగిన నష్టాన్ని కేంద్ర బంద సభ్యులకు క్లుప్తంగా వివరించారు. జిల్లాలో తుపాన్ నష్టాన్ని అంచనా వేసేందుకు విచ్చేసిన కేంద్రంలో సభ్యులు రాజేంద్ర రత్నూ, విక్రంసింగ్ పల్లిపాడు లోని మహాత్మా గాంధీ పినాకిని ఆశ్రమాన్ని సందర్శించారు. కమిటీని జెసి కూర్మానాధ్, కమిషనర్ మర్మత్ కలిశారు.



తుపాన్ బాధిత ప్రాంతాల్లో దెబ్బతిన్న అరటి చెట్లను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

బాధితులను ఆదుకోవడంలో విఫలం

కలెక్టరేట్ వద్ద రైతు సంఘాల ధర్నా



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న అఖిల పక్ష రైతు సంఘాల నేతలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

మిచౌంగ్ తుపాన్ వల్ల జిల్లాలో పెద్దఎత్తున నష్టం జరిగిందని, ప్రభుత్వం రైతులు, ప్రజలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైయిందని రైతు సంఘాలు, అఖిల పక్ష నేతలు విమర్శించారు. గురువారం స్థానిక గాంధీబొమ్మ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ మిచౌంగ్ తుపాన్ వల్ల రైతులు పెద్దఎత్తున నష్టపోయారన్నారు. జిల్లా వ్యాపితంగా నారు, నారుమళ్లు సుమారు 70 వేల ఎకరాల్లో నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనాలో తేలిందన్నారు. ఇప్పటి వరకు అధికారులు పూర్తి స్థాయిలో నష్టం అంచనా వేయలేదన్నారు. ప్రతి ఏకరానికి రైతులకు పంట నష్టాన్ని పట్టి రూ 50 వేల వరకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బృందం జిల్లాలో పర్యటిస్తుందని, అంచనాలు తయారు చేసి రైతులకు పూర్తి స్థాయిలో సాయం ప్రకటిం చాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నీట మునిగిన ఇళ్లకు రూ 5 వేలు, దెబ్బతిన్న ఇళ్లకు రూ 10 వేలు అందించాలని డిమాండ్ చేశారు. ఉలవపాడులో సపోట, కందుకూరు, కలిగిరి, మర్రిపాడు, వల్లేటివా రిపాళెం ప్రాంతాల్లో పోగాకు, పొదలకూరు ప్రాంతంలో నిమ్మ రైతులు పూర్తి స్థాయిలో నష్టపోయారన్నారు. టిడిపి నేత కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తుపాన్ కారణంగా జిల్లా వ్యాపితంగా పెద్ద ఎత్తున నష్టం జరిగిం దన్నారు. పది రోజులు అవుతున్నా ఇప్పటి వరకు ఎలాంటి పరిహారం అంది వ్వలేదన్నారు. 2015లో వరదలోస్తే ప్రతి ఇంటికి రూ 4 వేలు వెంటనే అందజేశారని, ఇప్పుడు తుఫాన్‌కు కేవలం రూ వెయ్యి, రెండు వేల ఐదు వందలు మాత్రమే ఇస్తామని అది కూడా ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం తుపాన్ వల్ల దెబ్బతిన్న ఇళ్లకు రూ 5 నుండి రూ 25 వేల వరకు వివిధ దశల్లో ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు చంద్ర రాజగోపాల్, మాదాల వెంకటేశ్వర్లు, మూలి వెంగయ్య, ఎం.మోహన్‌రావు, టిడిపి నేతలు చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, జెన్ని రమణయ్య, సిపిఐ నాయకులు దామా అంకయ్య, వి.రామరాజు , బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించండి..!



కోర్టు ఆవరణలో దీక్షలు చేస్తున్న న్యాయవాదులకు మద్దతు తెలుపుతోన్న టిడిపి నేత చేజర్ల వెంకటేశ్వర్లు

న్యాయవాదుల దీక్షలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూహక్కుల చట్టం -2023 ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ నగరంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు దీక్షలు చేపట్టారు. గురువారం రిలే నిరాహారదీక్షల శిబిరాన్ని టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కి సంబంధించిన సివిల్ వివాదాలను ఇప్పటివరకు సివిల్ కోర్టులు విచారించి, తీర్పులు చెప్పేవన్నారు. భూ సంబధిత కేసులు సివిల్ కోర్టుల్లో ఎక్కువ కాలం పెండింగ్ లో ఉంటున్నాయనే కారణంగా, వీటి సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూహక్కుల చట్టం - 2023ను తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టం లోపభూయిష్టంగా ఉందన్నారు. ఈ చట్టం వల్ల అస్తి రక్షణ హక్కు సామా న్యుడి నుంచి తీసివేస్తారన్నారు. ఈ చట్టం ప్రకారం భూవివాదాల పై సివిల్ కోర్టుల కు వెళ్లే అధికారం ఉండదన్నారు. భూవివాదాల పై సివిల్ కోర్టులకు బదులు, రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడ్డ టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ కు దరఖాస్తు చేసుకోవాలని, .వారు ఇచ్చే ఆదేశాలు నచ్చక పోతే లాండ్ టైటలింగ్ అప్పిలెట్ అధికారికి అపిల్ చేసుకోవలసి ఉంటుందన్నారు. ఈ చట్టం ద్వారా భూ, ఇతర ఆస్తుల హక్కులను, న్యాయ వ్యవస్థ పరిధి నుంచి తప్పించి అధికారుల పరిధిలోకి తెచ్చా రన్నారు. భూ వివాదాల పరిష్కారం బాధ్యత రెవిన్యూ యంత్రాంగ చేతిలో పెట్టడం వల్ల ప్రజలకు మేలు కంటే కీడే ఎక్కువ జరుగుతుందన్నారు. ఈ చట్టాన్ని అడ్డు పెట్టుకొని అధికార పార్టీ నాయకులు తమకు ఇష్టంలేని వారిని ఇబ్బందిపెట్టే అవకాశం ఉందన్నారు. ఈ చట్టం వల్ల ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందన్నారు.

కలెక్టరేట్ వద్ద ఆశాల నిరసన



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లు

రాత్రికి అక్కడే వంటా- వార్పు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ఆశా వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్, సెలవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా గురువారం పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. స్థానిక విఆర్‌సి గ్రౌండ్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్ కుమార్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం 26, 000 చెల్లించాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశ వర్కర్లపై పని భారాన్ని పెంచిందన్నారు. 24 గంటలు వెట్టి చాకిరి చేయిస్తున్నారన్నారు. సిబ్బంది చేయాల్సిన అనేక రకాల పనులు బెదిరించి, వేధించి ఆశలతో చేయిస్తున్నారన్నారు. . గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ లేకపోయినా, ఫోన్లు పని చేయకపోయినా ఆశా వర్కర్స్ ని బాధ్యులను చేస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్స్, మెటర్నటీ లీవ్స్ అమలు చేయడం లేదని, . పిహెచ్‌సి కి పిలిపించిన ప్రతి సందర్భంలో ఇవ్వడం లేదన్నారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడే దాంట్లో కీలక పాత్ర వహించారన్నారు. ఆ సందర్భంగా మరణించిన ఆశలకు ఇంతవరకు ఎక్స్‌గ్రేషియా గాని, కుటుంబంలో అర్హులైన వారికి ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. ఏఎన్‌ఎం, హెల్త్ సెక్రటరీల నియమకాలలో ఆశలకు వెయిటేజ్ ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ చేస్తున్న ఆందోళనకు రైతు సంఘం నాయకులు మూలివెంగయ్య, విద్యుత్ రంగం జిల్లా కార్యదర్శి జాకీర్, ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివకుమారి, ఎస్‌కె. మస్తాన్ బి, సి ఐ టి యు నాయకులు అల్లాడి గోపాల్, కే పెంచల నరసయ్య, ఆశా వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు కే విజయలక్ష్మి, నాయకులు ఈ మధుసూధన, భాగ్యరేఖ, వసుంధర, మేరీ, రేణుక, అరుణ, వరలక్ష్మి మద్దతు తెలిపారు.



కలెక్టరేట్ వద్ద రాత్రి భోజనం చేస్తున్న ఆశా వర్కర్లు

సబ్సిడీపై వరి విత్తనాలు

తోటపల్లిగూడూరు :మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరినారు మడులకు సంబంధించి 80 శాతం సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి వివి శిరీష రాణి తెలిపారు. గురువారం ఆమె తోటపల్లిగూడూరు మండలంలో పర్యటించారు. శిరీష రాణి మాట్లాడుతూ తుఫాన్ కు దెబ్బతిన్న నారుమడుల రైతులకు ప్రభుత్వం 80 శాతం సబ్సిడీపై విత్తనాలు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాలువల్లో పూడికతీత పనులు

నెల్లూరు సిటీ : భారీ వర్షాలకు రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా, వరద నీటి ప్రవాహం సాఫీగా సాగేలా అన్ని ప్రధాన కాలువల్లో పూడికతీత పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. స్థానిక కె.వి.ఆర్ పెట్రోల్ కూడలి, మాగుంట లే అవుట్, ముత్తుకూరు రోడ్డు , చిల్డ్రన్స్ పార్క్, నేషనల్ హై వే తదితర ప్రాంతాలను ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగం అధికారులతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. నగర పాలక సంస్థ ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు ఉన్నారు.

చిరుత జాడ కోసం అన్వేషణ..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని మండపం పంచాయతీ కాటేపల్లి శివాలయం పరిసర ప్రాంతంలో మహిళలకు చిరుత కనిపించిన విషయం తెలిసిందే. ఈ మేరకు "కాటేపల్లిలో చిరుత కలకలం" అనే శీర్షికతో ఈ నెల 14వ తేదీ "ప్రజాశక్తి"లో వార్త ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందించిన అటవీ శాఖ అధికారులు అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ పి బాలకృష్ణ గురువారం కాటేపల్లి సముద్రతీరం అటవీ ప్రాంతంలో చిరుత పులి జాడ కోసం పరిశీలించారు. పులి అడుగుల గుర్తుల కోసం నీటి గుంటల వద్ద అన్వేషించారు. పులిజాడ గుర్తులు ఏవి కనిపించడం లేదని స్పష్టం చేశారు. పిల్లి జాతికి చెందిన గుర్తులున్నట్లు సెక్షన్ ఆఫీసర్ బాలకష్ణ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ పులి ఉన్నట్లయితే పశువులను గాని, మేకలను గాని, చంపి తినే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. అంతేకాకుండా ఆహారం తిన్న తర్వాత పులి రోజుకి ఒక్కసారైనా నీటి కోసం బయటకు వస్తుందన్నారు. అటవీ ప్రాంతంలో కొన్ని నీటి, కుంటల దగ్గర అడుగుల గుర్తులను పరిశీలించి ఆ ప్రాంతంలో జంతు వులు తిరుగుతున్నట్లు కాలి ముద్రలను బట్టి సెక్షన్ ఆఫీసర్ బాలకృష్ణ తెలిపారు.



పులి జాడ కోసం అన్వేషిస్తున్న సెక్షన్ ఆఫీసర్ బాలకృష్ణ

బాపు జయంతి వేడుకలు

తోటపల్లిగూడూరు :ప్రముఖ కార్టూనిస్ట్ బాపు జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. తోటపల్లిగూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో బాపు జయంతి వేడుకలను పురస్కరించుకొని శ్రీ కళా లయ (నెల్లూరు) ఆధ్వర్యంలో పాఠశాలలోని పిల్లలందరికీ డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆ సంస్థ వ్యవస్థాపకులు గూడూరు లక్ష్మీ, ఆర్టిస్ట్ హరినాథ్, డ్రాయింగ్ టీచర్ గజేంద్ర సమక్షంలో చిత్రలేఖన పోటీలలో విజేతలకు బహు మతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

నిరుద్యోగులను మోసగించిన సిఎం : టిఎన్‌ఎస్‌ఎఫ్

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ : రాష్ట్ర వ్యాప్తంగా 2.3 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తానని గత ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి యువతను నిండా ముంచారని తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు కాకర్ల తిరుమల నాయుడు విమర్శించారు. నెల్లూరు నగరంలోని టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తెలుగుయువత నేతలు రమేష్ చౌదరి, వేణు, మార్కండేయులు, రఫీ, సాయి కుమార్, ప్రవీణ్, మనోజ్, అనిల్, సుధీర్ ఉన్నారు.

తుపాన్ బాధితులకు సాయం

నెల్లూరు అర్బన్ :మిచౌంగ్ తుపాన్ ప్రభా విత ప్రాంతాల్లో ప్రభుత్వ ఆర్థిక సాయం, బియ్యం, నిత్యవసర సరుకుల పంపిణీలో ఏఒక్కరీ అన్యాయం జరగదని నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి 24వ డివిజన్‌లోని ఇందిరమ్మ కాలనీ వాసు లకు హామీ ఇచ్చారు. ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాల యంలో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డికి వారు వినతి పత్రం అందిం చారు. వైసిపి నాయకులు పాశం శ్రీనివాస్, జీవి ప్రసాద్ పాలకీర్తి రవి కుమార్ ఉన్నారు.

అంగన్‌వాడీల ఉగ్రరూపం..

-13 ప్రాజెక్టుల్లో వేలాది మంది నిరసన
-భగ్నం చేసేందుకు ప్రభుత్వం కుట్ర
-పట్టువీడని అంగన్‌వాడీలు



నెల్లూరు పీడీ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం కనీస వేతనం అమలు చేయాలని అంగన్‌వాడీలు భారీ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గురువారం జిల్లా వ్యాపితంగా అంగన్‌వాడీ ప్రాజెక్టుల వద్ద ధర్నా నర్వహించారు. వర్కర్లు, ఆయాలు సుమారు 5 వేల మంది తమ న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని, సిఎం నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. కనీస వేతనం రూ 26 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు., ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న రూ 11 వేలు, రూ 7 వేలతో జీవిం చలేమన్నారు. నెల్లూరు ప్రాజెక్టు కార్యాలయంలో జరిగిన ధర్నాలో యుటిఎఫ్ నేత పి. బాబురెడ్డి, సిఐటియు నాయకులు నాగేశ్వరరావు, అంగన్‌వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్‌కె. రేహనాబేగం, నాయకులు షాహనా బేగం తదితరులు పాల్గొన్నారు. మరో వైపు ఉద్యమాన్ని నీరుగార్చే పనిలో ప్రభుత్వం ఉంది. కావలి ప్రాంతంలో మూడు సెంటర్లను తెరిపించడానికి ప్రయత్నాలు చేశారు. సచివాలయ సిబ్బందితో పిల్లలను సెంటర్లను తీసుకురాడానికి ప్రయత్నించారు. కొన్ని చోట్ల బెదిరింపులకు దిగుతున్నారు. అల్లూరు మండలంలో బేరంగుంట సెంటర్‌ను పిడి తనిఖీ చేశారు. పిల్లలను సెంటర్‌కు తీసుకురాడానికి ప్రయత్నిం చినా ఫలించలేదు. అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు పోరాటం విజయవంతం అయ్యేవరకు తగ్గమని తెల్చిచెబుతున్నారు. పెద్ద ఎత్తున ఎక్కడక్కడే నిరసన తెలుపుతున్నారు.

ఉలవపాడు : అంగన్‌వాడీల ఆందోళన 3వ రోజుకు చేరింది. ఉలవపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద గురువారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు మోకాళ్లపై నిలబడి రాష్ట్ర ప్రభుత్వ చర్యలను నిరసించారు. అంగన్‌వాడీ ప్రాజెక్టు నాయకులు సి.హెచ్ ఇందిరావతి,వాకా.లతా రెడ్డి ఎస్.కే పద్మజ బి.మార్తమ్మ మాట్లాడారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీల సమస్యలు పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం సరికాదన్నారు. ఉలవపాడు గుడ్లూరు లింగసముద్రం మండలాల అంగన్వాడీ యూనియన్ నాయకులు కత్తి బుజ్జమ్మ, బర్రె తిరుపతమ్మ, పి రమణి, ప్రసన్న, ఎస్ పద్మజ, సిహెచ్ పద్మజ,గీత పాల్గొన్నారు

'ఇంటూరి' మద్దతు

కందుకూరు :కందుకూరు ప్రాజెక్టులో మూడో రోజు అంగన్‌వాడీల సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు కె రాజేశ్వరి అధ్యక్షత వహించారు. అంగన్‌వాడీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సమస్యలు పరిష్కరించాలని మోకాళ్లపై నిలబడి అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. సభ దగ్గరకు టిడి కందుకూరు నియోజక వర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు వచ్చి సంఘీభావం తెలిపారు. మహిళా సంఘం నాయకులు ఎస్.కె మున్వర్ సుల్తానా మాట్లాడారు. ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు సిఐటియు నాయకులు ఎస్‌ఏ గౌస్, ప్రాజెక్టు కార్యదర్శి ఎస్ కె రామతున్నిసా, వివి పాలెం మండల సిఐటియు నాయకులు సరస్వతి ,ఏ అనురాధ ,ప్రభావతి, రాధా, శశి, సిఐటియు ఉలవపాడు మండల బాధ్యులు జీవీబీ కుమార్ సిఐటియు పట్టణ అధ్యక్షులు డి రామ్మూర్తి పాల్గొన్నారు.



ఉలవపాడులో..



కందుకూరులో సంఘీభావం తెలుపుతున్న ఇంటూరి

'విప్రో' ఉద్యోగాలకు 'ప్రకాశం' విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం ఇంజనీరింగ్ విద్యార్థులు మరోసారి సాంకేతిక నైపుణ్యంలో సత్తా చాటారని టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ శ్రీనివాస్ (పూర్వ హెచ్‌సియల్ టెక్నికల్ మేనేజర్) హర్షం వ్యక్తం చేశారు. గూగుల్ ప్రాజెక్టుకు హైదరాబాద్ క్యాంపస్ లో పనిచేస్తారని ఆయన చెప్పారు. విప్రో కంపెనీ మంగళ, బుధవారం రెండు రోజులు పాటు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో ఫైనలియర్ విద్యార్థులు 200 మంది పాల్గొనగా వివిధ దశలలో ఫిల్టర్ చేసి 69 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసారని విజయ్ వెల్లడించారు. ఎం.ఎన్.సి విప్రో రోల్స్ లో ఉద్యోగులు ఉంటారని, ప్రాజెక్ట్ మాత్రం గూగుల్ కంపెనీ ఆవరణంలో పని చేయవలసి ఉంటుందని ఆయన వివరించారు. ప్రపంచ మంతటా సాఫ్టవేర్ ఉద్యోగాల నియామకాలు సంక్షోభం నెలకొన్న తరుణంలో ప్రకాశం విద్యార్థుల సాంకేతిక నైపుణ్య సమర్థతతో పెద్ద సంఖ్యలో విప్రో- గూగుల్ కంపెనీకి ఎంపిక కావడం హర్షదాయకమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. ఒక చేత డిగ్రీ-మరో చేత ఉద్యోగ పత్రం నినాదాన్ని కార్యరూపం దాల్చడంలో టెక్నికల్ డైరెక్టరు విజయ్ శ్రీనివాస్ కషి శ్లాఘనీయమని ఆయన తెలిపారు. కాలేజీ అకడమిక్ ఇన్చార్జి ఎస్.యం. మీరావలి, ప్లేస్ మేంట్ ఆఫీసర్ బాలకష్ణ, ఆయా బ్రాంచిల ఇన్ చార్జీ లు ఎస్. మాధవరావు, కే.కోటయ్య, కే. మోహన్ రావులు పర్యవేక్షించారు.



ఉద్యోగాలకు ఎంపికైన ప్రకాశం విద్యార్థులు

నలుగురు నిందితులు అరెస్టు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

మండల పరిధిలో గత నెల 27న హెరిటేజ్ సమీపంలో జరిగిన దారి దోపిడీ గొలుసు దొంగల ఆటను వలేటివారిపాలెం పోలీసులు కట్టించారు. నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వివరాల మేరకు గత నెల 27న మండల పరిధిలోని బడేవారిపాలెం గ్రామానికి చెందిన మువ్వా మాల్యాద్రి తన భార్యతో కలిసి కందుకూరు నుంచి తన స్వగ్రామానికి వస్తున్న సమయంలో హెరిటేజ్ సమీపంలో రెండు బైక్‌లపై వచ్చిన యువకులు వారిని అడ్డగించి గాయపరిచి గొలుసు అపహరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో డిఎస్‌పి రామచంద్ర పర్యవేక్షణలో గుడ్లూరు సిఐ సుబ్బారావు, ఎస్ఐ మహేంద్రనాయక్ సిబ్బంది దర్యాప్తు చేపట్టారు. నిందితులను ఈనెల 13 న అదుపులోకి తీసుకున్నారు. పొన్నలూరు మండలం వేపగుంట గ్రామానికి చెందిన వంశీ ప్రధాన నిందితుడుగా తేల్చారు. గతంలో ఇతనిపై అనేక కేసులు ఉన్నాయి. సింగరాయకొండలో ఉంటున్న పవన్ కళ్యాణ్ డబ్బు కొట్టు కోటయ్య, గంజి సాయి కష్ణ, నలుగురు ఒక ముఠాగా ఏర్పడి వ్యసనాలకు బానిసలై దోపిడీలకు పాల్పడు తున్నారు. వీరి నుంచి సుమారు 5 లక్షల సొత్తు స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో ప్రత్యేకంగా దష్టి సారించి నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులను ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి, డి.ఎస్.పి రామచంద్ర అభినందించారు.



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం : సిపిఎం

ప్రజాశక్తి -నెల్లూరు : సీజనల్ వ్యాధులను నివా రించేందుకు జిల్లా అధికారయంత్రాగం తగిన చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా జిల్లాలో సీజనల్ వ్యాదులు ప్రభలే అవకాశముందని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. విష జ్వరాలు, జలుబు, దగ్గు వంటి వ్యాధులు విజృంభించే అవకాశముందన్నారు. వర్షాల కారణంగా ఎక్కడినీరు అక్కడే నిలిచిపోవడంతో దోమలు స్వైరవిహారం చేస్తు న్నాయన్నారు. వీటి కారణంగా టైఫాయిడ్, మలేరియా, డెంగీ వంటి విషజ్వరాలు ప్రభలుతున్నాయన్నారు. జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధుల భారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పాడైపోయిన పైపులైన్లకు యుద్ధప్రా తిపదికన అధికారులు మరమ్మతులు చేయిం చాలన్నారు. పారిశుధ్యాన్ని మెరుగుపరచేందుకు పారిశుధ్య వారోత్సవాలు నిర్వహించాలన్నారు. ప్రజలు సీజనల్ వ్యాధుల భారినపడకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు.

16, 17 తేదీల్లో
జనసేన నేత నాగబాబు పర్యటన

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ :జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు ఈ నెల 16,17 న ఉమ్మడి నెల్లూరు జిల్లా పర్యటన ఉందని ఆ పార్టీ నేతలు తెలిపారు. ఆయన పర్యటన, నియోజకవర్గాల సమీక్షల షెడ్యూల్‌ను గురువారం కస్తూరిబా గ్రౌండ్స్‌లోని రవీంద్రనాథ్ ఠాగూర్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన సమావేశంలో వెల్లడించారు. నాగబాబు 16 17 తేదీల్లో కస్తూరిబా గ్రౌండ్స్‌లోని రవీంద్ర భారతి ఫంక్షన్ హాలులో సమీక్షలు నిర్వహిస్తారన్నారు.

న్యాయవాదులకు 'జనసేన' మద్దతు

నెల్లూరు అర్బన్ :భూ హక్కుల చటాట్టన్ని వ్యతిరేకిస్తూ న్యాయవాదుల చేపట్టిన రిలే నిరాహార దీక్షకు జనసేన పార్టీ నేతలు మద్దతు తెలిపారు. నెల్లూరు జిల్లా కోర్టు ఆవరణంలో భూ హక్కుల చట్టం 27/2023 ను వ్యతిరేకిస్తూ న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహార చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం జనసేన పార్టీ తరఫున నెల్లూరు జిల్లా నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. జనసేన పార్టీ లీగల్ సెల్ జిల్లా ఇన్‌ఛార్జి చదలవాడ రాజేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల, జిల్లా ఉపాధ్యక్షుడు బద్దిపూడి సుదీర్,కార్యదర్శి ప్రశాంత గౌడ్, హేమచంద్ర యాదవ్,కేశవ్ ఉన్నారు.

పోస్టల్ ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరు లోని పోస్టల్ కార్యాలయం దగ్గర ఈడీ ప్యాకర్లు, పోస్టల్ ఉద్యోగులు తలపెట్టిన ధర్నా మూడో రోజుకి చేరింది. హక్కుల సాధన కోసం నిరవధిక సమ్మె ప్రారంభించినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. గుడ్లూరు సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో ఉన్న కొత్తపేట, బదిపూడు, పొట్లూరు, పూలేటిపల్లి, అమ్మవారిపాలెం, అడవిరాజుపాలెం బ్రాంచి పోస్టు కార్యాలయాల్లో పనులు స్తంభించిపోయాయి.

ఇంటింటా 'ఇంటూరి' ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణంలోని 6వ వార్డులో టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటింటా ప్రచారం చేశారు. ఉదయం 6 గంటల నుంచే పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి, ప్రజల కష్ట సుఖాలు తెలుసుకోవడంతో పాటు వైసీపీ ప్రభుత్వ హయాంలో పెరిగిన ధరలు, చార్జీలు, దోపిడి, అక్రమ కేసులు గురించి నాగేశ్వరరావు వివరించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ బాషా, వార్డు నాయకులు షేక్ ఫిరోజ్, షేక్ మున్నా ఉన్నారు.



ప్రచారం చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

కలువాయి : కలువాయిలో వెంకటగిరి నియోజ కవర్గం టిడిపి నాయకులు బోలిగర్ల మస్తాన్ యాదవ్ తదితరులు గురువారం 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. నాయకులు అల్లంపాటి వేణు గోపాల్ రెడ్డి, నరసింహులు, మస్తాన్ యాదవ్, కండె శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు.


కోవూరుమండలం, ఇనమడుగులో బాధితులతో మాట్లాడుతున్న కేంద్ర బృందం

పంటను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

ప్రజాశక్తి-కోవూరు :జిల్లాలో తుపాన్ నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేంద్ర ఆధ్వర్యంలో కేంద్ర బందం విక్రమ్ సింగ్, తదితరులు కోవూరు మండలంలోని ఇనమడుగు, లేగుంటపాడు, చెర్లోపాలెం గ్రామాల్లో తుపానుకు దెబ్బతిన్న తమలపాకు అరటి తోటలను నిశితంగా పరిశీలించి నష్ట వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేంద్ర ఇనమడుగు గ్రామంలో తమలపాకు రైతు సుధీర్రెడ్డితో ఎంత పొలంలో తమలపాకు తోటలు సాగు చేస్తున్నారు.. ఈ సాగు చేసేందుకు ఒక్కొక్క చెట్టుకు ఎంత ఖర్చు అయింది. ఎంత మోతాదులో ఎరువులు వాడారో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా లేగుంటపాడు గ్రామంలో తుపాన్ వలన దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించే సందర్భంలో ఒక రైతుకు సంబంధించిన పొలంలో తుపాన్ కారణంగా ధ్వంసమైన అరటి చెట్లను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతుతో ఈ అరటి చెట్టు ఎక్కడి నుండి తీసుకువచ్చారు. వీటిని నాటేందుకు మీ ఎ మాత్రం ఖర్చు అయింది.. ఎరువులు ఎంతమేర వాడారు అని ప్రశ్నించగా ఆ రైతు ఎకరాకు మొక్క తీసుకువచ్చి నాటిన తర్వాత ఎరువులు వాడకం వరకు కూలీల ఖర్చుతో కలిసి రూ.70 వేలు దాకా అయిందని చెప్పారు. ఈ తుపాన్ కారణంగా కోతకు వచ్చిన అరటి గెలలన్నీ పడిపోయాయని కేంద్ర బందం ముందు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కష్ణా, కోనసీమ, అమలాపురం, నెల్లూరు తిరుపతి తదితర ప్రాంతాల్లో ఈ మిచౌంగ్ తుపాన్ కారణంగా పెద్ద ఎత్తున ఉద్యానవన పంటలకు వరినార్లు వేసిన రైతులు నష్టపోవడం జరిగిందని, ఆయా ప్రాంతాల్లో నిశితంగా పరిశీలించి నష్ట వివరాలను తెలుసుకున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రైతు జాబితా మేరకు పరిశీలించి నివేదికను కేంద్ర ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. వారి వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్బాబురెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ ఎన్. సుధీర్రెడ్డి, ఆర్డీఓ మలోల, ట్రాన్స్కో సూపరింటెండెంట్ ఇంజినీరు విజయన్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు విజయకుమార్రెడ్డి, ఉద్యానవన శాఖ పిడి శ్రీనివాసులు, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజినీరు గౌతమ్, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజినీరు ఎస్. మధు ఏఈ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ డీడీఓ సత్యవాణి, సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, ఉద్యానవన శాఖ ఏడి విశాల్, రైతు నేతలు మీరారెడ్డి, పొన్నపోలు సుధీర్రెడ్డి, సురేంద్రరెడ్డి, తదితరులు ఉన్నారు.


ఇందుకూరుపేటలో మాట్లాడుతున్న కేంద్ర బృందం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

తుపాన్ నష్టాన్ని అంచనా వేసేందుకు గురువారం కేంద్ర బంద సభ్యులు రాజేంద్ర రత్నూ, విక్రంసింగ్ మండలంలోనీపల్లిపాడు, జగదేవి పేట, కొత్తూరు ప్రాంతాల్లో పర్యటించి వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. తొలుత పల్లిపాడు లోని గాంధీఆశ్రమాన్ని సందర్శించి గాంధీ, పోనకా కనకమ్మ విగ్రహాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం జగదేవిపేటలో విద్యుత్ సబ్స్టేషన్ పరిశీలించి జరిగిన నష్టాన్ని పరిశీలించి విద్యుత్ శాఖ అధికారులు తీసుకున్న చర్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఫొటోలతో కేంద్ర బందానికి వివరించారు. అనంతరం కొత్తూరులో వర్షానికి కూలిన ఇంటిని పరిశీలించి, ఇంటి యజమాని రమణమ్మతో మాట్లాడారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, ఆర్డిఓ మలోల, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవేణి, ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, ఏపీ ఎంఐపి పీడీ శ్రీనివాసులు, విద్యుత్ శాఖ ఎస్ ఈ విజయన్, ఆర్ అండ్ బి ఎస్ ఈ గంగాధర్, ఎమ్మార్వో సుబ్బయ్య, విద్యుత్ శాఖ డీఈ సునీల్, అగ్రికల్చర్ ఏడిఏ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఇంధనం పొదుపు ప్రగతికి మలుపు

ప్రజాశక్తి–కోవూరు :ప్రజలు ఇంధనం వాడకంలో పొదుపు చేయడం ద్వారా రాష్ట్ర దేశ ఆర్థికాభివద్ధికి దోహదవడుతుందని ట్రాన్స్కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు విజయకుమార్రెడ్డి అన్నారు. కోవూరులోని ట్రాన్స్కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు కార్యాలయ ప్రాంగణంలో గురువారం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు మానవజాతి మనుగడకు ఇంధనాన్ని పొదుపుగా వాడుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రధానంగా తక్కువ విద్యుతును వినియోగించే బల్బులు, ఫ్యాన్లు, ఏసీలు వాడుకోవాలని, తద్వారా విద్యుత్ ఆదా అవుతుందన్నారు. ముఖ్యంగా ఇంధనాన్ని పొదుపుగా వాడుకోవడం వలన ప్రజలకు డబ్బుకూడా ఆదా అవుతుందన్నారు. ప్రధానంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ఇంధన పొదుపుపై అవగాహన కల్పిస్తే ఆనంతరం భవిష్యత్తులో వారికి అది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయ రంగంలో సైతం నాసిరకం మోటార్లు వాడకుండా ఐఎస్ఐఐ మార్కు కలిగిన మోటార్లు వాడడం వలన పెద్ద ఎత్తున విద్యుత్ ఆదా అయ్యేందుకు దోహదపడుతుందన్నారు. దీంతో పాటు ఇంట్లో వాడుకునే గీజర్లు, సోలార్ ద్వారా వచ్చే గీజర్లు వాడుకుంటే విద్యుతును పొదుపు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ను ఆదా చేస్తే అది సంస్థకు, ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా దేశీయంగా ఇంధన వినియోగం అధికమవుతుందని మానవుని నిత్య జీవితంలో ఇంధనం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రకతి ద్వారా మనకు లభించే సహజ ఇంధన వనరులను వినియోగించుకోవడం వలన వాతావరణ కాలుష్యం కూడా తగ్గేందుకు అవరాజ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత పురవీధుల్లో ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు పరిధిలోని కోవూరు, రాజుపాలెం, బుచ్చి, ఇందుకూరుపేటకు సంబంధించిన విద్యుత్ అధికారులు, ఉద్యోగులు ఈ ర్యాలీలో ట్రాన్స్కో డీఈలు సతీష్బాబు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

నేడే డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-కావలి.: డిసెంబర్ 15వ తేదీ శుక్రవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు "డయల్ యువర్ డిఎం" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎపిఎస్ ఆర్టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు.ప్రజలు, ప్రయాణికులు 9959225643 నెంబర్కు ఫోన్ చేయడం ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అమూల్యమైన సూచనలు, సలహాలు ఇచ్చి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని కోరారు. కావలి డిపో పరిధిలోని ప్రాంతాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను తెలపాలని, ఆర్టీసీ కల్పిస్తున్న సౌకర్యాలు , పథకాలు, రాయితీల గురించి తెలుసుకుని కావలి డిపో అభివద్ధికి దోహదపడాలని పేర్కొన్నారు.



నిరసన తెలుపుతున్న లాయర్లు

జిఓ.నెం.512ను తక్షణం రద్దు చేయాలి

ర్రజాశక్తి-కావలి: భూ యాజమాన్య హక్కును పోగొట్టే విధంగా ఉన్న జిఓ. నెం.512 ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం రద్దు చేయాలని కోరుతూ కావలి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కావలిలో కోర్టు లను బహిష్కరించారు. అనంతరం న్యాయవాదులు మాట్లాడుతూ రైతుల యాజమాన్యంలో ఉండే భూములలో కౌలు రైతులకు హక్కు కల్పించే విధంగా ఉన్న జి.ఒ. నెం.512 రైతులకు హానికరమైనదన్నారు. వెంటనే ఈ జిఒను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు జి.రాజేంద్ర వరప్రసాద్, అద్దేపల్లి శేషప్రసాద్, ఐ. సాయిప్రసాద్, వి. వెంకటరమణయ్య, ఎం. జయప్రకాశ్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

ప్రజాశక్తి-కావలిరూరల్

అంగన్వాడీల కోర్కెలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె కావలి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద మూడవ రోజు ఉత్సాహంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వినూతన్నంగా మోకాళ్లపై నుంచొని నిరసన వ్యక్తం చేసిన అంగన్వాడీ కార్మికులు. ఈ సందర్భంగా సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, జన విజ్ఞాన వేదిక, ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ,సంఘాల నాయకులు పాల్గొని వారి మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పరిష్కరించాలని కోరారు. ఈ సమ్మె వలన గ్రామాలలో గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు, పౌష్టికాహారం అందడం లేదని దీనివలన అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ, హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కరించేంతవరకు ఈ సమ్మెను కొనసాగిస్తామని ఇప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే రోజు రోజుకి ఉధతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆ సంఘం గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం టి.మాలాద్రి, సిఐటియు పట్టణ కార్యదర్శి వై కష్ణమోహన్, డివైఎఫ్ఐ నాయకులు పి.శ్రీనివాసులు, జెవివి నాయకులు హరినారపరెడ్డితో పాటు పలువురు ప్రజాసంఘాల నాయకులు, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


ఆత్మకూరులో సమ్మెలో పాల్గొన్న దృశ్యం

ప్రజాశక్తి-కోవూరు

అంగన్వాడీ అక్కా చెల్లమ్మలకు తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు పెంచుతానన్న ముఖ్యమంత్రి హామీ నీటిమీద రాతగా మిగిలిందని, 2022లో సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేయాలని ఇచ్చిన తీర్పు నేటికి మన రాష్ట్రంలో అమలు కాలేదని సిపిఎం మండల కార్యదర్శి గండవరపు శేషయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సమ్మెకు కార్మిక సంఘాలు, లబ్ధిదారులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, అభ్యుదయ ప్రజాస్వామ్యవాదుల మద్దతుతో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సుజాతమ్మ, శేషమ్మ, అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి ఇందుకూరుపేట

అంగన్వాడీల డిమాండ్ల పరిష్కారం కోరుతూ మండల పరిషత్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.కె రెహనా బేగం, జిల్లా ఆటో కార్మిక సంఘం కార్యదర్శి కోలగట్ల సురేష్, అంగన్వాడీలకు సంఘీభావం తెలుపుతూ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, ఆటో యూనియన్ నాయకులు ఎస్.కె చాన్ బాషా, దయాసాగర్, మనోహర్, వెన్ను వేణు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని అంగన్వాడీల సమ్మె ఉధతమైంది. ప్రభుత్వ అవాస్తవ ప్రకటనలో వారిలో మరింత పట్టుదల పెరిగింది. మూడవరోజు గురువారం ఆత్మకూరు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున పాల్గని మోకాళ్లపై కూర్చొని వినూత్నంగా నిరసనలతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. వీరికి మద్దతుగా టిడిపి నాయకులు నిరసనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడారు.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజా రెడ్డి , కౌన్సిలర్ గౌస్ బాషా , టిడిపి నాయకులు ఖాదర్ బాషా, వజ్రమ్మ, కోటేశ్వరమ్మ, సురేష్ బాబు, సిఐటియు మండల కార్యదర్శి కొండమూరి హజరత్తయ్య, అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, జిల్లా కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు గంట లక్ష్మీపతి, ఆత్మకూరు పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, మహమ్మద్ అలీ, భాస్కర్ ప్రజానాట్యమండలి నాయకుడు గద్దర్ బాబు, అంగన్వాడి వర్కర్స్ నాయకురాలు రాధమ్మ, సెక్టర్ లీడర్లు రమణమ్మ, కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, విజయమ్మ, మస్తానమ్మ , పద్మావతి, శ్రీదేవి తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలు చేపడుతున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి తక్షణమే సమ్మెను విరమింపజేసి గ్రామాలలో ప్రజలకు సేవలు అందించేలా చూడాలని సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య కోరారు. గురువారం మూడవరోజు తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు మూడవరోజు నిరవధిక సమ్మెను కొనసాగించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ప్రమీల, నాయకులు రమాదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- వరికుంటపాడు

మండలంలోని అంగన్వాడీ యూనియన్ నాయకురాలు రజియా ఆధ్వర్యంలో రెండు సెక్టార్ల పరిధిలో ఉన్న మొత్తం 59 సెంటర్ నుంచి అంగన్వాడి టీచర్లు తమ డిమాండ్ల కోసం స్థానిక తహశీల్దారి వారి కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో అంగన్వాడి కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సమ్మెకు మద్దతుగా యుటిఎఫ్, సిఐటియు, టిడిపి నాయకులు సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎల్వి నారాయణ, ప్రధాన కార్యదర్శి వి వి సుబ్రహ్మణ్యం, డిస్టిక్ కౌన్సిలర్స్ ఎస్. కె కరీముల్లా, ఆర్ నాగార్జున, బి. కాంతారావు, టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్, శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.



సోమేశ్వర ఆలయ పునఃనిర్మాణానికి భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలోని సోమశిల సోమేశ్వరాలయ పునర్నిర్మాణ కార్యక్రమాలకు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి గురువారం పూజా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 900 ఏళ్ల చరిత్ర కలిగిన సోమేశ్వరాలయం ఎన్నో వరదలను చవిచూసినప్పటికి మూడేళ్ల క్రితం వచ్చిన వరదలతో ఆలయ గాలిగోపురం, అమ్మవారి దేవాలయం, నవగ్రహ మండపం కూలిపోవడంతో ఆలయ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయన్నారు. ఆలయ పునర్నిర్మాణం కోసం అనేక దఫాలుగా అందరితో చర్చించి ప్రతిపాదనలు సిద్ధం చేయించిన సమయంలో వరదలతో దెబ్బతిన్న అమ్మవారి ఆలయం, గాలిగోపురం, నవగ్రహ మండపం నిర్మాణంతో పాటు ఆలయాన్ని పూర్వ వైభవంగా తెచ్చేందుకు రూ.10 కోట్లు, పర్యాటకాభివద్ధితో కలిపి మొత్తం రూ.25 కోట్ల వరకు ఖర్చు అవుతుందని వివరించారన్నారు. ఆలయ నిర్మాణాన్ని దశల వారీగా నిర్మాణాన్ని చేపట్టే విధంగా తొలుత రూ.1.50 కోట్లతో గాలి గోపురం నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నట్లు వివరించారు. సోమేశ్వరాలయ నిర్మాణం కోసం మ్యాచింగ్ గ్రాంట్ కింద 33 శాతం అందచేస్తే మిగిలిన నిధులు దేవాదాయశాఖ అందచేస్తుందని తెలియచేయడంతో తాము రూ.50లక్షలు అందచేశామన్నారు. దేవాదాయ శాఖ ద్వారా రూ. కోటి మంజూరు కావడం జరిగిందన్నారు. దీంతో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా తొలుత గాలి గోపుర నిర్మాణాన్ని దేవాదాయ శాఖ అధికారులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చూడాలని, ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు, భక్తుల కోరిక మేరకు నిర్మాణం వేగవంతం చేసేలా చూడాలని దేవాదాయశాఖ అధికారులను కోరారు. అంతేకాక ఆలయ నిర్మాణంలో భాగంగా అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహకారం అందిస్తున్న జెడ్పిటిసి సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ ఊరిబిండి ప్రభాకర్ రెడ్డిలకు అభినందనలు తెలియచేస్తున్నాని తెలిపారు. ఆధ్యాత్మికత విరజిల్లే విధంగా అందరి సహకారంతో ఆలయ నిర్మాణం సాగుతుందన్నారు. పర్యాటక ప్రాంతాభివద్ధి కోసం పలువురితో చర్చించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. సుమారు రూ.15 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి అందచేయడం జరిగిందని వివరించారు. సోమశిల జలాశయానికి వచ్చే పర్యాటకులకు, ఆలయానికి వచ్చే భక్తుల కోసం రూంలు, ఇతర మౌలిక వసతులు కల్పించి అభివద్ధి చేసేలా చూస్తామని వివరించారు.కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పు విజయ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు, ఆలయ ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

రైతుల గోడు పట్టదా..

ప్రజాశక్తి-కావలి:కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ,ఉదయ గిరి వైసీపీ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డిలకు రైతుల గోడు పట్టదా?అని సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ కండ్ల గుంట మధుబాబు నాయుడు తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. గురువారం పట్టణంలోని "జర్నలిస్టు క్లబ్ "నందు ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సోమశిల జలాశయంలో 36 టీఎంసీలు పైన నీరు ఉన్న కావలి కాలువ కు నీరు ఇవ్వమని ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి, మేకపాటి రాజగోపాల్ రెడ్డిలు అడగక పోవడం సిగ్గుచేటు! అన్నారు.ఇప్పటికైనా రైతులందరికీ న్యాయం చేసేలా నీటి పంపకాలపై పోరాడి ఈ ప్రాంత రైతుల ప్రయోజనాల కోసం పాటుపడాలని కోరారు.

కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ పై హర్షం

ప్రజాశక్తి-సీతారామపురం: రాష్ట్రంలో 2014 జూన్కు ముందు వరకు ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉదయగిరి నియోజకవర్గం సంయుక్త కార్యదర్శి ఓంకారం శేఖర్ రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు.

విగ్రహ ప్రతిష్ట..

ప్రజాశక్తి-విడవలూరు: మండలంలోని కామాక్షి నగర్లో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహక సభ్యులు పాశం శ్రీహరి రెడ్డి దంపతులు ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మహాకుంభాభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతి స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.



పారిశుధ్య పనులు తనిఖీ

ప్రజాశక్తి-కావలి: పట్టణంలో గురువారం కావలి పురపాలక సంఘ కమిషనరు జి.శ్రావణ్ కుమార్ వాయునందన ప్రెస్ వీధిలో పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. కార్మికులకు, వార్డు శానిటేషన్ సెక్రటరీలకు, శానిటరీ ఇన్స్పెక్టర్లకు పట్టణంలో మరింత పారిశుధ్యానికి మెరుగైన సేవలు అందించవలెనని తెలిపారు.

కుస్తీ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కోవూరు: విజయనగరం జిల్లాలోని రాజీవ్ స్టేడియంలో ఈ నెల 11వ తేదీ నుంచి జరుగుతోన్న స్కూల్ గేమ్స్ అండర్–17, 19 రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరుస్తున్నారు. ఈ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని ఏ జగతీసింగ్ 64 కోట్ విభాగంలో ఫైనలు ఎంపికయ్యారు. ఈ ఫైనల్ పోటీల్లో విశాఖపట్నం, నెల్లూరు జట్లు తలపడగా విశాఖకు చెందిన దీపిక బంగారు పతకాన్ని సాధించింది. జగతీసింగ్ వెండి పతకాన్ని కైవసం చేసుకుంది. వీటితో పాటు ఈ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని ఎచ్. హర్షిణి వెండి పతకం సాధించగా ఎస్కె ముతహర్ జి. మాళవిక, ఎస్కె సలు, మీ సోనీలు కాంస్య పతకాలు సాధించారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవిక ప్రత్యేకంగా చొరవ తీసుకొని విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి చేసేలా చొరవ తీసుకుని తమ పాఠశాల పేరు ప్రతిష్టలను రాష్ట్ర స్థాయిలో అనుమడింపజేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి తెలిపారు.

ఆన్లైన్ స్కోర్ విధానంపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు: స్థానిక మండల పరిషత్ సమావేశ మంది రంలో గురువారం అన్ని నచివాలయాలకు సంబంధించిన డిజిటల్ ఇంజినీరింగ్, అసిస్టెంట్లకు ఆడుదాం ఆంధ్ర మంచి ఆన్లైన్ స్కోర్ చేసే విధానంపై అవగాహన కల్పించే కార్యక్ర మాన్ని ఎంపీడీఓ శ్రీహరి నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడలకు సంబంధిత అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చిన నేపథ్యంలో ఈ క్రీడలను పూర్తిస్థా యిలో విజయవంతం చేసేలా సమిష్టి కషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే మండలంలో ఎంపిక చేసిన 8 క్రీడా మైదానాల్లో ఖోఖో, వాలీబాల్, షటిల్, క్రికెట్కు సంబంధించిన అవసరమైన చోట్ల పోల్స్ నాటించేలా చర్యలు తీసుకోవడం జరిగిం దన్నారు. డిజిటల్ అసిస్టెంట్లు ఈ ఆటకు సంబందించిన ఆన్లైన్లో స్కార్ చేసే విధానంపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవా లన్నారు. ఈ సందర్భంగా నచివాలయ ఉద్యోగులకు ఆన్లైన్ స్కోర్ విధానంపై అవగాహన కల్పించారు.

ఎస్ఐ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండల కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో నూతన ఎస్ఐగా కే .సుమన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ విజయ్ శ్రీనివాస్ నెల్లూరు విఆర్కు వెళ్లారు .పారదర్శకంగా పోలీస్ సేవలు కొనసాగించేందుకు కషి చేస్తానని ఎస్ఐ సుమన్ పేర్కొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి: మండలానికి ఎస్ఐ బాధ్యతలు స్వీకరించారు. అనంతసాగరం పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై కలిగిరి పోలీస్ స్టేషన్ కు గురువారం ఎస్ఐ సంతోష్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు .ఆయన మాట్లాడారు.


నినాదాలు చేస్తున్న దృశ్యం

జిడిఎస్.ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి: స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం వద్ద గురువారం జి.డి.ఎస్. తపాలా ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె 3 వరోజున ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో సహా ఉద్యోగులతో పాటు నెల్లూరు జిల్లా తపాలా, తంతి కో ఆపరేటివ్ సొసైటీ పరిరక్షణ సమితి నాయకులు ఏ. వి. కష్ణయ్య పాల్గొని సమ్మెకు తమ సంఘీ భావం తెలియజేశారు.కార్యక్రమంలో జి.డి.ఎస్.జె సి ఏ నాయకులు ఏ. చైతన్య కుమార్, బి. శ్రీనివాసులు, కే. మల్లికార్జున, సి హెచ్. సత్యవాణి, వి. శ్రీనివాసులు, షేక్. చాంద్ బాషా, ఆర్. వెంకటేశ్వరరావు యు. శ్రీనివాసులు, కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి: జిడిఎస్లను వెంటనే రెగ్యులర్ చేయాలని అఖిల భారత తపాలా ఉద్యోగుల జిడిఎస్ ఉదయగిరి సబ్ బ్రాంచ్ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం పలువురు మాట్లాడుతూ దేశవ్యాప్త జి.డి.ఎస్. ఉద్యోగుల నిరవధిక సమ్మెకు ఆలిండియా సంఘం పోస్టల్ డిపార్ట్మెంట్కు నోటీసు జారీ చేశామని ఫలితం శూన్యమన్నారు. బివో లను 8 పని గంటలుగా చేసి డిపార్ట్మెంట్ లో కలిపి జిడిఎస్ లను రెగ్యులర్ ఉద్యోగులతో పాటు జీతాలు, బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. ఈ నిరవధిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎస్ ఓ ఎస్ పరిధిలోని బివో లు డి.రామకష్ణారెడ్డి యు. ప్రకాశం తదితర నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

వర్గీకరణ సాధించేంత వరకు పోరాటం ఆగదు

ప్రజాశక్తి-బిట్రగుంట: ఎస్సీ వర్గీకరణ సాధించేంతవరకు పోరాటం ఆగదని బోగోలు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు మహేష్ మాదిగ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మందకష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగల రిజర్వేషన్లు వర్గీకరణ జరిగేంతవరకు పోరాటం చేస్తామని తెలిపారు.

మిచౌంగ్ తుపాన్ సాయం అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని మిచౌంగ్ తుపాన్ వల్ల నష్టపోయిన పలువురు బాధితులకు ప్రభుత్వ సాయం అందజేశారు. 17 వార్డు పరిధిలోని మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్ సచివాలయంలో బాధ్యత కుటుంబాలకు రూ. 2500 నగదు అందజేశారు. దీంతో పాటు నిత్యవసర సరుకులు అంద జేశారు. కార్యక్రమంలో వీఆర్వో ప్రభావతి , సచివా లయ అడ్మిన్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


సాయం అందజేస్తున్న దృశ్యం

బాధిత కుటుంబానికి రెడ్ క్రాస్ చేయూత

ప్రజాశక్తి-కావలి: స్థానిక వెంగళరావు నగర్, జంగాలకాలనీలో ఇటీవల అగ్నిప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన దుడ్డు వరలక్ష్మి కుటుంబానికి రెడ్ క్రాస్ తరపున తమవంతు సహాయం అందజేస్తామని కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ తెలిపారు. గురువారం రెడ్ క్రాస్ బందం వరలక్ష్మి కుటుంబానికి రెడ్ క్రాస్ తక్షణ సహాయ సామగ్రిని అందజేశారు.కార్యక్రమంలో రెడ్ క్రాస్,జిల్లావైస్,చైర్మన్,దామిశెట్టి సుధీర్ నాయుడు, జిల్లా పాలక మండలి సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, కలికి శ్రీహరిరెడ్డి, తెదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో ఎంపిడిఒ పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని వాసిలి గ్రామంలో ఆత్మకూరు ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ గురువారం సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా . సచివాలయ సిబ్బంది ఉదయం 10:30 లోపు బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలి, అలాగే ఎవరైనా ఫీల్డ్ విజిట్ కి వెళ్ళినప్పుడు తప్పనిసరిగా మూవ్ మెంట్ రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. తదుపరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఈ రెండు కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వసుంధర దేవి, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి షేక్ పర్వీన్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కిట్లు పంపిణీ

ప్రజాశక్తి–విడవలూరు: గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను వెలికి తీయాలనే సంకల్పంతోనే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రకు అనే కార్యక్రమం ప్రారంభించినట్లు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు. విడవలూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర కిట్లను గురువారం ముదివర్తి గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు కొండూరు వెంకటసుబ్బారెడ్డి సచివాలయం వారీగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కార్యక్రమం లో డి సి ఎం ఎస్ చైర్మెన్ వీరి చలపతి రావు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్ రెడ్డి, మండలం కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, సచివాలయం మండలం కన్వీనర్ నవీన్ రెడ్డి. ఎంపీపీ భావనమ్మ, జెడ్పీటీసీ లక్షయ్య, తదితరులు పాల్గొన్నారు.


భోజనం పరిశీలిస్తున్న దృశ్యం

జగనన్న గోరుముద్దలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

ప్రజాశక్తి-కోవూరు

రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న జగనన్న గోరుముద్దలో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని మండల విద్యాశాఖ అధికారి–2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామంలోని గుంటకట్ట ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం పాఠశాలలో జరుగుతోన్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన అన్నం వండే సమయంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ఏజెన్సీలు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పక అమలు చేయాలన్నారు.కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రాల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నారులకు ప్రభుత్వ పాఠశాలల్లోనే మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆమె వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.